క్లుప్తంగా

కాల్వలు నిర్మించుకోవాలి



మాగనూర్: ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామాల్లో రైతులు పాటు కాలువలు నిర్మించుకోవాలని మండల ఇన్‌చార్జి ఏపీఓ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వడ్వాట్‌లో ఉపాధిహామీ పనుల రెండవ గ్రామసభ నిర్వహించారు. ఆయన గ్రామంలోని రైతులు, ఉపాధి కూలీలనుద్దేశించి మాట్లాడారు.. పాటుకాల్వలు, మట్టి రోడ్లు, ఒంద్రు మట్టి తదితర పనులకు అవకాశం ఉందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ మండల కమిటీ ఎన్నిక

మద్దూరు: స్వేరోస్ నెట్‌వర్క్ మండల కమిటీని బుధవారం మండలంలోని జిల్లా అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా ఎడ్ల పొన్నయ్యను ఎన్నుకున్నారు. స్వేరోస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాపరంగా సూచనలు, సలహాలు ఇస్తూ వారిని జ్ఞానవంతులుగా తయారు చేయడానికి కృషి చేయాల్సి ఉంటుందని జిల్లా అధ్యక్షుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంజి, కనకప్ప, రత్నప్ప, ఏసూ, సాయి, కృష్ణ, మౌలాలి, దోరప్ప, చిన్నయ్య, రాము పాల్గొన్నారు.

ఖోఖో క్రీడాకారిణికి సన్మానం



ఊట్కూరు: మండలంలోని పులిమామిడి పాఠశాలలో ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఖోఖో జట్టులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణి విద్యార్థిని గాయత్రిని బుధవారం ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ నెల 1న కోయిలకొండలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో ఎంపికయింది. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పిడి మౌలాలీ, ఉపాధ్యాయులు ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ చేపట్టాలి

నారాయణపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ వెంటనే చేపట్టాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ డిమాండ్ చేశారు. ఎస్‌ఏ 1పరీక్షలు పూర్తయ్యాయని, రెండవ భాగం పాఠ్యపుస్తకాల సెలబస్ ప్రారంభించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ఇప్పటివరకు పుస్తకాల పంపిణీ చేపట్టకపోవడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పుస్తకాల పంపిణీ చేపట్టకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



మక్తల్: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని సంగంబండ గురుకుల పాఠశాలకు చెందిన కవిత ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు. ఈనెల 5న మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 14నుంచి 16వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, వేదావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

మాగనూర్: ఈ నెల 5న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు నిహారిక (9వ తరగతి) లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, శ్రావణి త్రోలో జిల్లా మొదటి స్థానం, అఖిల వందమీటర్ల పరుగు పందెంలో మూడో స్థానం సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాకేష్ శర్మ తెలిపారు. దీంతో మండల విద్యాధికారి మురళీధర్‌రెడ్డి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





మాగనూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి ఈశ్వర్‌రెడ్డి



కృష్ణాలో సర్వే పాల్గొన్న ఎంపీడీఓ జానయ్య

సర్వే సమగ్రంగా నిర్వహించాలి

మద్దూరు: సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెంన్‌శ్యాలం ఎన్యూమరేటర్లకు సూచించారు. బుధవారం ఉమ్మడి మద్దూరు మండలంలోని 49 గ్రామ పంచాయతీల్లో ఈ సర్వేల నిమిత్తం ఇళ్ల గుర్తింపు, స్టిక్కర్లు అంటించే పనులు అధికారులు ప్రారంభించారు. ఈ సర్వేలో 138 మంది ఎన్యూమరేటర్లు పాల్గొననున్నారని ఎంపీడీఓ నర్సింహారెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఇంటి యజమాని అధార్, రేషన్‌కార్డు వివరాలతో పాటు, ఇండ్ల సంఖ్యను తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. తహసీల్దార్ మహేష్‌గౌడ్, ఎంపీఓ రామన్న పాల్గొన్నారు.



మద్దూర్‌లో సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లకు సూచనలిస్తున్న అదనపు కలెక్టర్

మక్తల్: ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా చేయాలని ఎంపీడీఓ రమేష్ ఎన్యుమరేటర్లకు సూచించారు. సర్వేలో భాగంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ వేసే విధానాన్ని ఆయన పరిశీలించారు.

నారాయణపేట రూరల్: సర్వేలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధ్యాయులతోపాటు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్ల వెంట ఉండి ఇంటింటికీ తిరిగి మొదటిరోజు గృహాల సంఖ్యను లెక్కించారు.

కృష్ణా: మండలంలోని కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు తమ సిబ్బందికి సహకరించాలని ఎంపీడీఓ జానయ్య అన్నారు. బుధవారం ప్రారంభమైన ఇంటింటి సర్వేను పరిశీలించారు.

మరికల్: మండలంలోని ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతి ఒక్క కుటుంబ సర్వేకు ప్రజలు వారికి పూర్తిస్థాయిలో తమ సిబ్బందికి సహకరించాలని ఎంపీడీఓ కొండన్న అన్నారు.

ఊట్కూరు: మండలంలోని ఇంటింటి సర్వేను ఎంపీడీఓ ధనుంజయగౌడ్ పరిశీలించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. 23 గ్రామాల్లో 104 బ్లాకులుగా విభజించినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి సర్వేను నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎంపీఓ లక్ష్మినర్సింహారాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని ప్రారంభమైన ఇంటింటి సర్వేను మండల ప్రత్యేక అధికారి ఈశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటింటికీ సర్వే పూర్తయిన తర్వాత స్టిక్కర్లు వేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు.

దామరగిద్ద: మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వేను ఉపాధ్యాయులు ఉదయం సర్వే విధుల్లో మధ్యాహ్నం పాఠశాల విధులకు హాజరవుతున్నారు.



కోటకొండలో..



దామరగిద్దలో..



మక్తల్‌లో..

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



శిక్షణకేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

మాగనూర్: మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాణించాలని ఎంపీడీఓ రహ్మతుద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని ఓఎంఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణను వారు ప్రారంభించి మాట్లాడారు.. మహిళలకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కుట్టుమిషన్ శిక్షణను ప్రారంభించామన్నారు. ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం నాలుగు నెలలపాటు ఉంటుందని, ఆసక్తిగల ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఓఎంఐఎఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ హాజమ్మ, శాంతప్ప, శ్రీనివాసులు, అనసూయ, నిలమ్మ, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, అంగన్‌వాడీ టీచర్ జగదీశ్వరి, సావిత్రమ్మ, వెంకటమ్మ, నర్సమ్మ పాల్గొన్నారు.

వైభవంగా మహాలింగరాయస్వామి జాతర

నారాయణపేట రూరల్: మండలంలోని సింగారంలో వెలిసిన శ్రీ మహాలింగరాయ స్వామిజాతర ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం పల్లకిసేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా మేళతాళాలతో, భజన సంకీర్తనలతో ముందుకు సాగగా, మహిళలు నీళ్లుపోస్తు స్వాగతం పలికారు. సాయంత్రం జ్యోతి కార్యక్రమం, రాత్రి భజన, రెట్టాపట్లు నిర్వహించారు. గురువారం స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, సర్వదర్శనం అనంతరం భక్తులకు అన్నదానం ఉంటాయన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



సింగారంలో పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు

డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలి



తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మక్తల్: నియోజకవర్గ పరిధిలోని డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేషెంట్లు డయాలసిస్ చికిత్స చేయించుకునేందుకు నారాయణపేట, మహబూబ్‌నగర్ వంటి పట్టణాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. వెంటనే డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు పృద్వీరాజ్, వెంకటేష్, రామకృష్ణ, రవికుమార్, మద్దిలేటి, మహదేవప్ప, కుర్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన యాదవ సభనాయకులు

నారాయణపేట: సదర్ ఉత్సవాలను జిల్లాల వారిగా నిర్వహించడాన్ని ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు.. కలెక్టర్ సూచన మేరకు జిల్లా కేంద్రంలో ఈ నెల 9న స్థానిక సిటిజెన్స్‌క్లబ్ ఆవరణలో జరిగే సదర్ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మహాసభరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ హాజరవుతారని తెలిపారు. ఈ సదస్సుకు జిల్లాలోని మండలస్థాయి నాయకులు కుల సంఘాల పెద్దలు హాజరై సదర్ ఉత్సవాలకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘువీర్ యాదవ్, తిరుపతియాదవ్, గోపాల్ యాదవ్, మహేష్ యాదవ్, చలపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను పూలమొక్కను అందజేస్తున్న నాయకులు

నేడు సర్వధర్మ సమ్మేళనం



ఉత్సవాలకు సిద్ధమైన దర్గా

నారాయణపేట రూరల్: మండలంలోని కొల్లంపల్లిలో గురువారం సర్వధర్మ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సజ్జదా దర్గా పీఠాధిపతి సయ్యద్ షా జాలాల్ హుసేని తెలిపారు. దర్గాలో ఉర్సు సందర్భంగా ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు, అనంతరం 24వ సర్వ ధర్మ సమ్మేళనం జరుగుతుందన్నారు. ముఖ్యఅతిథులుగా ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు చిట్టెం పర్ణికా రెడ్డి, వాకిటి శ్రీహరి, మైనార్టీ కమిషన్ చైర్మన్ తరిక్ అన్సరి, ప్రజాప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జీహెచ్‌ఎంల సభ్యత్వ నమోదు ప్రారంభం



నారాయణపేట రూరల్: ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గెజిటెడ్ హెచ్ఎం సంఘం సభ్యత్వ నమోదును బుధవారం ప్రారంభించారు. జిల్లాలోని జాజాపూర్, కొల్లంపల్లి, కన్మనూర్, ఉండెకోడ్ తదితర పాఠశాలల్లో నూతనంగా పదోన్నతి పొందిన టీచర్లతో సభ్యత్వం చేయించారు. ఈ మేరకు.. ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు రమేష్‌శెట్టి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో జీహెచ్‌ఎంల పాత్ర ఎంతో కీలకమైందని, చాలా సంవత్సరాల తర్వాత పదోన్నతులు కల్పించడం ఎంతో ఆనందదాయకమన్నారు. డీఎస్ఓ భానుప్రకాష్, సంఘం ప్రతినిధులు ఆంజనేయులు, నిజాముద్దిన్ పాల్గొన్నారు.

బాలలహక్కులు, చట్టాలపై అవగాహన



మక్తల్: మండలంలోని సంగబండలో బుధవారం గురుకుల పాఠశాలలో బాలల హక్కులు, బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు.. డీసీపీయూ కౌన్సిల్ సభ్యుడు విజయ్ విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు.. పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలుంటాయని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షతో ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రకళ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ అందజేత



అమరచింత: కొన్ని రోజుల కిందట పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్లను బాధితులకు బుధవారం అందించామని ఎస్ఐ సురేష్ తెలిపారు. పట్టణానికి చెందిన ఆసిఫ్, నాగల్‌కడ్మూర్‌కు చెందిన సురేందర్‌రెడ్డి తమ స్మార్ట్ ఫోన్లు పోయాయని గత నెలలో ఫిర్యాదు ఇచ్చారు. ఫిర్యాదును స్వీకరించి ట్రేస్ చేసి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సద్వినియోగం చేసుకోండి

మక్తల్: మీసేవ కేంద్రాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని అంబేడ్కర్‌నగర్‌లో మీ సేవాకేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, నిర్వాహకుడు గొల్లపల్లి అక్షయ్ కుమార్, వెంకటమ్మ, రవికుమార్ పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

ధన్వాడ: రాష్ట్రంలో బీసీల కులగణన పూర్తయిన వెంటనే ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ముదిరాజ్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వై. ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం బీసీ కులగణనలో భాగంగా ముదిరాజ్‌ల కులగణనకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సర్వేకు వచ్చే అధికారులకు అందజేయాలన్నారు. ముదిరాజ్‌లు అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే విద్య ఉద్యోగంతోపాటు స్థానిక సంస్థలు చట్టసభలలో సైతం జనాభా ప్రాతిపదికన బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు నాయుడు, నరహరి, నర్సింహులు, వెంకటేష్, బాల్‌నర్సన్న, అశోక్, సాయిబాబా, నీరటిబాలు, చంద్రయ్య, తిమ్మయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట: జిల్లా కేంద్రంలో బుధవారం ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగం, పలు సామాజిక అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికావొద్దని, లాటరీ తగిలిందని, తక్కువడికి లోన్ ఇస్తామని మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీనంబర్‌కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పీసీ సంతోష్, ప్రజలు పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడిని తగ్గించుకోవాలి

నర్వ: విద్యార్థులు యోగా ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సమన్వయకర్తలు నారాయణరెడ్డి, శివకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఉందేకోడ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మూడు రోజుల యోగాశిక్షణ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడారు.. విద్యార్థులు పరీక్షలు నుంచి ఒత్తిడి గురికాకుండా క్రమబద్ధం చేసుకునేందుకు ధ్యానం చేపట్టాలన్నారు. ప్రతి రోజూ యోగాభ్యాసాలు చేపట్టి ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాంరెడ్డి, ఉపాధ్యాయులు నర్సింహులు, గోవర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న సమన్వయకర్తలు

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

ఊట్కూరు: నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంఈఓ రాంచంద్రచారి అన్నారు. బుధవారం మండలంలోని ఎమ్మార్సీ భవనంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను సన్మానించడంతోపాటు సర్వీస్ బుక్కులను అందించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని సూచించారు. హెచ్ఎం కుసుమ, మాధవి, అనురాధ, పద్మావతి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్‌లను అందజేస్తున్న ఎంఈఓ తదితరులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



మద్దూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ



ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారి

మద్దూరు: మండలంలోని మోమినాపూర్‌లో బుధవారం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. దళారులకు వేసి నష్ట పోవద్దని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ భాస్కర్, సిబ్బంది తిరుమలేష్, రైతులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని మురహర్‌దొడ్డిలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో బుధవారం ధాన్యానికి సంబంధించిన తేమశాతాన్ని ఏఈఓ సునిల్ పరిశీలించారు. ఈ మేరకు.. రైతులకు వారు తగిన సూచనలు అందించారు. ధాన్యంలో రాళ్లు, మట్టిపెల్లలు లేకుండగా ఉండాలని, అలాగే తాలు, రంగుమారిన గింజలు ఉండొద్దని, తేమ 17శాతం ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ఎజెండా



పాంరెడ్డిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూర్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసి వ్యవసాయానికి మహర్దశ తీసుకొచ్చారని, అదే బాటలో సీఎం రేవంత్‌రెడ్డి పయనిస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని పిన్నంచర్లలో, స్థానిక మార్కెట్‌యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తున్నామని, రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రైతులకు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని, ఇదివరకే రూ.60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

త్వరలోనే ఆత్మకూర్‌కు పూర్వ వైభవం

ఆత్మకూర్‌కు పూర్వవైభవం తీసుకొస్తామని, డివిజన్ కేంద్రం, నియోజకవర్గ కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని, శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ఆస్పత్రి స్థానంలో వంద పడకలతో కొత్తదాని నిర్మాణం కోసం ప్రతిపాదనలు పెట్టామని, త్వరలోనే అనుమతులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నాగేష్, మణివర్ధన్‌రెడ్డి, రఫీక్, మచ్చేందర్‌గౌడ్, ఖాజన్న, చిరంజీవి ఉన్నారు.

రైతు ప్రయోజనాలే..

అమరచింత: రైతు ప్రయోజనాలను కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని పాంరెడ్డిపల్లి రైతు వేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్‌గౌడ్, డీఆర్‌డీఓ ఉమాదేవి, డీపీఓ అరుణ, ఎంపీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఓ అనిరుధ్, మహేదర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.